**పొగాకు బోర్డు : గుంటూరు**
(భారత ప్రభుత్వము, వాణిజ్య మంత్రిత్వ శాఖ, )
ఐ.యస్.ఓ. 9001:2015 గుర్తింపు పొందిన సంస్థ
పి.బి.నెం.322, శ్రీనివాసరావుతోట, జి.టి.రోడ్, గుంటూరు - 522004
**ఫోన్ నెం.0863-2358399, ఫ్యాక్స్: 0863-2354232**

## ప్రకటన

వివిధ తరగతుల పొగాకు వ్యాపారస్తులు మరియు వర్జీనియా పొగాకు తయారీదారులకు 2024 సంవత్సరమునకు పొగాకు బోర్డు నందు నమోదు - కొరకు

---

పొగాకు బోర్డు చట్టము 1975 నిబంధన 11ఎ మరియు 12 ప్రకారము ఏ వ్యక్తి గాని/ ఏ సంస్థగాని వర్జీనియా పొగాకు తయారీదారు /కమర్షియల్ గ్రేడర్ / ప్రోసెసర్ / పొగాకు ఎగుమతిదారు / పొగాకు ఉత్పత్తుల ఎగుమతి దారు / పొగాకు ప్యాకరు / డీలరుగా వ్యవహరించుటకు చట్ట ప్రకారము పొగాకు బోర్డు నందు నమోదు చేసుకోనవలెను. కాని యెడల ప్రోసెసర్‌గా లేదా తయారీదారుగా లేదా పొగాకు లేదా పొగాకు ఉత్పత్తిదారునిగా లేదా ప్యాకరుగా లేదా డీలరుగా లేదా కమర్షియల్ గ్రేడర్‌గా ఏ విధమైన కార్యకలాపములు చేపట్టరాదు.

పొగాకు బోర్డు చట్టము, 1975 నిబంధనల ప్రకారము వర్జీనియా పొగాకు ప్రోసెసర్ లేదా తయారీదారు లేదా పొగాకు లేదా పొగాకు ఉత్పత్తుల ఎగుమతి దారు లేదా పొగాకు ప్యాకరు లేదా డీలరు లేదా కమర్షియల్ గ్రేడర్‌గా 2024వ సంవత్సరమునకు రిజిస్ట్రేషన్ / రిజిస్ట్రేషన్ రెన్యువల్ కొరకు సంబంధించిన మార్గదర్శకములు పొగాకు బోర్డు వెబ్‌సైట్ www.tobaccoboard.com ద్వారా తెలుసుకొనవచ్చును. 2024వ సంవత్సరమునకు ట్రేడర్స్ నుండి రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్స్ కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నాయి.

- 2024వ సంవత్సరమునకు రిజిస్ట్రేషన్ / రిజిస్ట్రేషన్ రెన్యువల్ కొరకు ట్రేడర్స్ తమ దరఖాస్తులను పొగాకు బోర్డు ఆన్‌లైన్ పోర్టల్ www.tobaccoboard.in ద్వారా మాత్రమే సమర్పించాలి.
- రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లింపు ఆన్‌లైన్ విధానము ద్వారా కాని లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా కాని చేయవలెను. రిజిస్ట్రేషన్ ఫీజుల వివరముల కొరకు మార్గదర్శకములను చూడండి.
- 2024వ సంవత్సరమునకు వర్జీనియా పొగాకు ప్రోసెసర్ లేదా తయారీదారు లేదా పొగాకు లేదా పొగాకు ఉత్పత్తుల ఎగుమతి దారు లేదా పొగాకు ప్యాకర్ లేదా డీలరు లేదా కమర్షియల్ గ్రేడర్స్‌గా పొగాకు బోర్డులో క్రొత్త రిజిస్ట్రేషన్ నిమిత్తము ఆన్‌లైన్ ద్వారా మాత్రమే పొగాకు బోర్డునకు ది.01.11.2023. లోగా దరఖాస్తు చేసుకొనవలెను మరియు రిజిస్ట్రేషన్ రెన్యువల్ నిమిత్తము దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా ది.30.11.2023 లోగా చేసుకొనవలెను.

- దరఖాస్తులు ఇ-ఫైలింగ్ ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. అట్లు కాకుండా దరఖాస్తులు నేరుగా పొగాకు బోర్డు హెడ్ ఆఫీసునకు దాఖలు చేసినచో తిరస్కరింపబడును.
- పొగాకుబోర్డు నిబంధనలు, 1976 యొక్క సెక్షన్ 34 ఇ, 34 ఐ మరియు 36 నిబంధనలు మరియు ఉప నియమం 7 ఎ,బిలో పేర్కొన్న విధముగా రిజిస్ట్రేషన్ షరతులకు అనుగుణముగా , రిజిస్ట్రేషన్ మార్గదర్శకముల ప్రకారము అన్ని విధములుగా అర్హత కల్గిన సంస్థలకు వెంటనే రిజిస్ట్రేషన్ మంజూరు చేయబడును.
- పొగాకు బోర్డు నిబంధనలు, 1976 ను అనుసరించి రెన్యువల్ పునరుద్ధరణ కొరకు దరఖాస్తుదారులు తమకు సంబంధించిన రిటర్న్సును సకాలంలో సమర్పించవలెను.
- పొగాకు బోర్డు చట్టం, 1975 నిబంధన సెక్షన్ 8ని అనుసరించి రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ రెన్యువల్ కోరుకొనే వ్యాపారులు పొగాకు బోర్డు చట్టమును అనుసరించి పొగాకు బోర్డు జారీ చేయు ఆదేశములు మరియు నిబంధనలకు బద్ధులై ఉండవలెను.
- వివిధ తరగతుల క్రింద పొందుపర్చవలసిన స్వీయధృవీకరణ పత్రములను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించవలెను.
- పొగాకు బోర్డు చట్టం, 1975 ను అనుసరించి పొగాకు ప్రొసెసర్ లేదా తయారీ దారు లేదా ప్యాకరు లేదా పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల ఎగుమతి దారునిగా లేదా డీలరుగా లేదా కమర్షియల్ గ్రేడర్‌గా పొగాకు బోర్డు నుండి రిజిస్ట్రేషన్ లేకుండా పొగాకు ప్రొసెసింగ్ మరియు తయారీ దారునిగా మరియు పొగాకు ఉత్పత్తుల మరియు ఎగుమతిదారునిగా లేదా డీలరుగా లేదా ప్యాకర్‌గా లేదా కమర్షియల్ గ్రేడర్‌గా లావాదేవీలు చేసిన యెడల పొగాకు బోర్డు చట్టం, 1975 ప్రకారం చర్యలు తీసుకొనబడును.
- దరఖాస్తుదారులు మరే ఇతర సమాచారము మరియు సహాయం కొరకు పొగాకు బోర్డు, గుంటూరు టెలిఫోన్ నెం. 0863-2358399 (ఎక్స్టెన్షన్ నెం. 221) మరియు 0863-2338484 ద్వారా సంప్రదించవచ్చును.

(డి.వేణుగోపాల్)

కార్యదర్శి

స్థలము: గుంటూరు

తేది: 04.10.2023.